## అపొస్తలుడైన పౌలు

# కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక

ఈ పత్రిక కూడా అపొస్తలుడైన పౌలుచే వ్రాయబడినదిగా నిశ్చయించబడినది. దీనిని పౌలు కొరింథీ సంఘమును ఉద్దేశించి వ్రాసెను. అపొస్తలుల అధికారమును, వారి పరిచర్యను దృఢపరచుచు అబద్ధ బోధలను ఖండించుచు వ్రాసిన పత్రిక ఇది. పౌలు ఈ పత్రికను మాసిదోనియా నుండైగాని ఫిలిప్పీనుండైగాని క్రీ.శ 54-57 మధ్యకాలములో వ్రాసి యుండవచ్చును.

**కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక–అనుక్రమణిక**

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-11 | శుభాలు కృతజ్ఞతా స్తుతి |
| 1:12-14 | పౌలు యొక్క పవిత్రమైన ఉద్దేశ్యములు |
| 1:15-24 | పౌలు ప్రయాణ మార్పు |
| 2:1-4 | పశ్చాత్తాప పడినవాడు తిరిగి చేర్చుకొనబడుట |
| 2:5-11 | శిక్షింపక క్షమించి ఆదరించుట |
| 2:12-17 | సువార్త శ్రమలు, జయము |
| 3:1-6 | పౌలు యొక్క పత్రికలు |
| 3:7-11 | సువార్త మహిమకును ధర్మ శాస్త్రమునకును గల భేదము |
| 3:12-18 | ప్రభువు ఆత్మ ఎక్కడ ఉండునో ఆక్కడ స్వాతంత్ర్యము ఉండును |
| 4:1-7 | నిష్కపటమును బోధించుట యందలి ధైర్యము |
| 4:8-12 | అపొస్తలుల బలహీనత–దేవుని శక్తి |
| 4:13-18 | తాత్కాలిక శ్రమ–నిత్యమైన మహిమ |
| 5:1-8 | నిత్యమైన నివాసము పరలోకమందు మనకున్నది |
| 5:9-15 | క్రీస్తుప్రేమ–దాని ఉద్దేశ్యము, శక్తి |
| 5:16-19 | క్రీస్తునందలి నూతన జీవము |
| 5:20,21 | సమాధాన సందేశము |
| 6:1-10 | క్రైస్తవుల ప్రేమను గూర్చి పౌలు మనవి |
| 6:11-18 | అవిశ్వాసులతో స్నేహము కూడదని పౌలు హెచ్చరిక |
| 7:1-4 | సమస్త కల్మషములనుండి మనలను పవిత్రులనుగా చేసికొందము |
| 7:5-11 | దైవ చిత్తానుసారమైన దుఃఖము మారు మనస్సును కలుగ జేయును |
| 7:12-16 | మేము ఆదరింపబడితిమి |
| 8:1-6 | యెరూషలేములోని బీదలకొరకైన చందా |
| 8:7-9 | యేసుని గూర్చిన సాదృశ్యము |
| 8:10-15 | కలిమి కొలది ఇచ్చినది ప్రీతికరమగును |

| | |
|---|---|
| 8:16-24 | తీతును మరికొందరును కొరింథునకు పంపబడుట |
| 9:1-5 | చందా ఇచ్చు విధము |
| 9:6-15 | దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును |
| 10:1-6 | పౌలు తనకున్న అధికారము దేవుని వలన కలిగినదని చెప్పుట |
| 10:7-11 | ప్రభువు మాకనుగ్రహించిన అధికారము |
| 10:12-18 | అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను |
| 11:1-4 | పౌలుకున్న అపొస్తులుని హక్కు |
| 11:5-15 | నేను మీకు భారముగా ఉండకుండ జాగ్రత్త పడితిని |
| 11:16-21 | పౌలుకు అతని శత్రువులకును గల తారతమ్యము |
| 11:22-23 | పౌలు యొక్క కష్టములు-శ్రమలు |
| 12:1-6 | పౌలు యొక్క ఉత్కృష్టమైన దర్శనములు |
| 12:7-10 | పౌలు తన బలహీనతలయందు విధేయత చూపుట |
| 12:11-21 | పౌలు తన అతిశయమును గూర్చి తిరిగి చెప్పుట |
| 13:1-6 | హెచ్చరికలు-తన ప్రయాణమును గూర్చిన సంగతులు |
| 13:7-10 | మీరు మేలైనదే చేయవలెనని ప్రార్థించుచున్నాము |
| 13:11-14 | ప్రేమ సమాధానములకు కర్తయైన దేవుడు మీకు తోడైయుండును |

# కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 1వ అధ్యాయము

### శుభవచనములు-కృతజ్ఞతాస్తుతి

దేవుని చిత్తము వలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడైన పౌలును, మన సహోదరుడైన తిమోతియును,
కొరింథులో ఉన్న దేవుని సంఘమునకును, అకయ యందంతటనున్న పరిశుద్ధులకందరికిని శుభమని చెప్పి
వ్రాయునది. 2 మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపయు
సమాధానమును మీకు కలుగును గాక. 3 కనికరము చూపు తండ్రి సమస్తమైన ఆదరణను అనుగ్రహించు
దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. 4 దేవుడు మమ్మును ఏ
ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో యెట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు
శక్తిగలవారమగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును అదరించుచున్నాడు.5 క్రీస్తు యొక్క శ్రమలు
మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తు ద్వారా ఆదరణయు మాకు విస్తరించుచున్నది. 6 మేము
శ్రమ పొందినను మీ ఆదరణ కొరకును రక్షణ కొరకును పొందుదుము, మేము ఆదరణ పొందినను మీ
ఆదరణ కొరకై పొందుదుము. ఈ ఆదరణ, మేము కూడా పొందుచున్నట్టి ఆ శ్రమలను ఓపికతో సహించుటకు
కార్యసాధకమై యున్నది. 7 మీరు శ్రమలలో ఏలాగు పాలివారై యున్నారో, అలాగే ఆదరణలోను పాలివారై
యున్నారని ఎరుగుదుము గనుక మిమ్మును గూర్చిన మా నిరీక్షణ స్థిరమైయున్నది. 8 సహోదరులారా,
ఆసియలో మాకు తటస్థించిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టములేదు అదేదనగా- మేము
బ్రతుకుదుమను నమ్మకము లేక యుండునట్లుగా, మా శక్తికి మించిన అత్యధిక భారము వలన క్రుంగిపోతిమి.
9 మరియు మృతులను లేపు దేవుని యందేగాని, మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణ
మగుదుము నిశ్చయము మా మట్టుకు మాకు కలిగియుండెను: 10 ఆయన అట్టి గొప్ప మరణమునుండి
మమ్మును తప్పించెను. ఇక ముందుకును తప్పించును. మరియు మా కొరకు ప్రార్థన చేయుటవలన మీరు
కూడా సహాయము చేయుచుండగా, ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయన యందు
నిరీక్షణ గలవారమై యున్నాము. 11 అందువలన అనేకుల ప్రార్థన ద్వారా, మాకు కలిగిన కృపావరము కొరకు
అనేకుల చేత మా విషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును.

### పౌలు యొక్క పవిత్రములైన ఉద్దేశ్యములు

12 మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానమునునుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను
నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడల
నడుచుకొంటిమనియు మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే. 13 మీరు చదువుకొని పూర్తిగా గ్రహించిన
సంగతులు తప్ప, మరేవియు మీకు వ్రాయుటలేదు కడవరకు వీటిని ఒప్పుకొందురని నిరీక్షించుచున్నాము. 14
మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దినమందు మీరు మాకేలాగో, ఆలాగే మేము మీకును
అతిశయకారణమైయుందుమని, మీరు కొంతమట్టుకు మమ్మును ఒప్పుకొనియున్నారు.

### పౌలు ప్రయాణ మార్పు

15 మరియు, ఈ నమ్మిక గలవాడనై మీకు రెండవ కృపావరము లభించునట్లు మొదట మీ యొద్దకు వచ్చి
16 మీయొద్ద నుండి మాసిదోనియకు వెళ్ళి, మాసిదోనియ నుండి మరల మీయొద్దకు వచ్చి, మీ చేత

యూదయకు సాగనంపబడవలెనని ఉద్దేశించితిని. 17 కావున నేనీలాగు ఉద్దేశించి చపలచిత్తుడనుగా
నడుచుకొంటినా ? అవును అవునని చెప్పుచు, కాదు కాదనునట్లు ప్రవర్తింపవలెనని నా యోచనలను
శరీరానుసారముగా యోచించుచున్నానా? 18 దేవుడు నమ్మదగినవాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము
అవునని చెప్పి కాదనునట్టుగా ఉండలేదు. 19 మా చేత అనగా నా చేతను సిల్వాను చేతను తిమోతి చేతను
మీలో ప్రకటింపబడిన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు అవునని చెప్పి కాదనువాడై యుండలేదు గాని ఆయన
అవునను వాడైయున్నాడు. 20 దేవుని వాగ్దానములు ఎన్నియైనను అవన్నియు క్రీస్తునందు అవుననట్టుగానే
యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై ఉన్నవి. 21
మీతో కూడా క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. 22 ఆయన
మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు. 23
మీయందు కనికరము కలిగినందున నేను మరల కొరింథునకు రాలేదు. నా ప్రాణము తోడు ఇందుకు దేవునిని
సాక్షిగా పెట్టుచున్నాను .24 మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని ఈలాగు చెప్పుట లేదు గాని మీ
ఆనందమునకు సహకారులమై యున్నాము విశ్వాసము చేతనే మీరు నిలుకడగా ఉన్నారు.